# "బాలల గొంతుకకు బలమైన వేదికగా బాల పంచాయతీలు"

భవిష్యత్ నాయకుల తయారీకి నాంది -- ఎస్పీ డి. జానకి

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**

బాలల హక్కుల పరిరక్షణ, భద్రత, వ్యక్తిత్వ వికాసం మరియు నాయకత్వ లక్షణాల అభివృద్ధికి బాల పంచాయతీలు సమర్థవంతమైన వేదికలుగా నిలుస్తాయని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక--99 రోజుల కార్యక్రమంలో భాగంగా బాలల భద్రత వారోత్సవాల సందర్భంగా శనివారం మహమ్మదాబాద్ మండలం నంచర్ల గేట్ సమీపంలోని పల్లవి గార్డెన్‌లో బాల పంచాయతీ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ పోలీస్ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో మై ఛాయస్ ఫౌండేషన్, యంగిస్తాన్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ జానకి మాట్లాడుతూ, పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, పట్టుదల, బాధ్యతాయుత నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, మానసిక పరిపక్వత, సమస్యల పరిష్కార నైపుణ్యాలు, సంభాషణా సామర్థ్యం, జట్టు భావన, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించడంలో బాల పంచాయతీలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామాల్లోని బాలబాలికల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకునే విధంగా బాల పంచాయతీలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. బాలల భద్రత, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన వంటి అంశాలపై బాల పంచాయతీ ప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పిల్లలను గ్రామాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం ద్వారా వారిలో నాయకత్వ సామర్థ్యాలు మరింత పెరుగుతాయని, భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి ఇది దోహదపడుతుందని ఎస్పీ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమ అధికారి జరీనా, డిప్యూటీ డీఈవో శ్రీనివాస్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, సీడబ్ల్యూసీ చైర్మన్ నయీముద్దీన్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ కృష్ణయ్య, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఇన్‌స్పెక్టర్ సైదారావు, మహమ్మదాబాద్, గండీడ్ మండలాల తహసీల్దార్ లు విద్యాసాగర్ రెడ్డి మల్లికార్జున్ రావు, ఎంఈవో రాజు నాయక్, ఎస్ఐ శేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ, మాజీ గండీడ్ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి కాంగ్రెస్ యంగిస్తాన్ ఫౌండేషన్ సభ్యురాలు జాగృతి, ఎన్‌జీఓ ప్రతినిధి చిన్మయి థామస్, సర్పంచ్ రాంలాల్, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# బి.జి. వెంకటాపూర్‌లో ఘనంగా గ్రామసభ

ఆదర్శ గ్రామ రూపకల్పనకై ప్రజల సమిష్టి దృఢ సంకల్పం ఉండాలన్న గ్రామ సర్పంచ్ పరమేశ్వర్

**అగ్నిధార న్యూస్ సిద్ధిపేట జిల్లా**

నియోజకవర్గం ?జగదేవపూర్ మండలం బి జి వెంకటాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గ్రామసభ కార్యక్రమం అత్యంత వైభవంగా, పెద్ద ఎత్తున నిర్వహించారు. ప్రసిద్ధ స్వచ్ఛంద సంస్థ 'బాలవికాస' సారథ్యంలో, గ్రామ సర్పంచ్ చెక్కల పరమేశ్వర్ వారి గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. గ్రామ సభలో గ్రామాభివృద్ధిని ఆకాంక్షిస్తూ ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ చెక్కల పరమేశ్వర్ బాలవికాస ప్రాజెక్ట్ మేనేజర్ మంజులరెడ్డి,ప్రతినిధులు, ఒక గ్రామం ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దబడాలంటే కేవలం ప్రభుత్వాలు, నిధులతోనే సాధ్యం కాదని, దానికి కొన్ని ముఖ్యమైన నియమ నిబంధనలు, ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరి సమిష్టి కృషి, ఐక్యత ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని వారు స్పష్టం చేశారు."మన గ్రామ అభివృద్ధి -- మన చేతుల్లోనే ఉంది. అందరం కలిసి అడుగులు వేస్తేనే బి.జి. వెంకటాపూర్ ఆదర్శ గ్రామంగా మరో గంగాదేవిపల్లి మారుతుంది.గ్రామాభివృద్ధి కొరకు వివిధ కమిటీల ఏర్పాటుగ్రామంలోని సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటిని పరిష్కరిస్తూ గ్రామ ప్రగతికి బాటలు వేసేందుకు గ్రామస్థుల సమిష్టి నిర్ణయంతో క్రింది వివిధ ప్రత్యేక కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

**యువజన కమిటీ :** గ్రామ యువతను సన్మార్గంలో నడిపిస్తూ, ఊరి ప్రగతి పనుల్లో వారి శ్రమశక్తిని ఉపయోగించడం. మహిళా కమిటీ మహిళా సాధికారత, పొదుపు, మరియు గ్రామ శ్రేయస్సులో మహిళల పాత్రను పెంచడం. రైతు కమిటీ: వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం, రైతుల సమస్యలపై చర్చించి తగిన సలహాలు అందించడం.?పర్యావరణ పరిరక్షణ కమిటీ: గ్రామాన్ని పచ్చదనంతో నింపడం, మొక్కలు నాటడం, ప్లాస్టిక్ రహిత గ్రామంగా మార్చడం. నీటి కమిటీ: తాగునీరు, సాగునీటి వనరుల సంరక్షణ మరియు వృథాను అరికట్టడం.

**ఆరోగ్య కమిటీ :** గ్రామస్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవడం.

గ్రామ సమస్యల పరిష్కార కమిటీ: ఊరిలో వచ్చే చిన్న చిన్న తగాదాలను, సమస్యలను సామరస్యపూర్వకంగా గ్రామంలోనే పరిష్కరించుకోవడం. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఇంతటి మంచి కార్యక్రమానికి సహకరించిన 'బాలవికాస' సంస్థకు, గ్రామ పాలకవర్గానికి మరియు తరలివచ్చిన గ్రామ ప్రజలందరికీ సర్పంచ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమిష్టి కృషితో బి.జి. వెంకటాపూర్ త్వరలోనే మండలంలోనే కాక జిల్లాలోనే ఒక ఉత్తమ ఆదర్శ గ్రామంగా నిలుస్తుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బాబు,వార్డు సభ్యులు కనకమ్మ,మాధవి, బాలమణి,బాలరాజు, రవీందర్,యాదగిరి,సుధాకర్ బాలవికాస ప్రతినిధులు రమేష్ తోగరి రమేష్ దుబ్బాసి రమేష్, వెంకటేష్, మాజీ సర్పంచ్ మంజుల రమేష్ ఉపసర్పంచ్ శ్రీకాంత్ మాజీ ఎంపిటిసి కిరణ్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొద్దు నాయక్ కరుణాకర్, ఆశ వర్కర్ సునీత అంగన్వాడి టీచర్ మంగమ్మ, రేషన్ డీలర్ రమేష్,ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, సీనియర్ మేట్ వెంకటేష్, గ్రామ పెద్దలు మల్లేశం సత్యనారాయణ రాజు, అంజయ్య, సత్తయ్య, బాలనర్సు,మహిళలు యువతీయువకులు తదితరులు పాల్గొన్నారు.



# వడ్లు కొనగోలు చేయడం లేదని ప్రతాప్ రెడ్డి కాళ్ల పై మోకారిల్లిన మహిళ రైతు

## ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయకుంటే రైతులతో రహదారులు దిగ్బంధాం చేస్తాం

## గజ్వేల్ మాజీ యఫ్ డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

**అగ్నిధార సిద్దిపేట జిల్లా**

గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రమును గజ్వేల్ మాజీ యఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయకుండా కపట నాటకాలు ఆడుతుందని మండలం కేంద్రంలో పశువుల సంతలో ఇబ్బంది కరంగా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం, ఇక్కడే గొడమ్స్ ఉన్న కొనుగోలు చేయలేని దుస్థితి దాపారించ్చిందని అన్నారు. రైతులకు క్లీనింగ్ మిషన్ ఒక్కటీ తప్పు మరి ఇంకోటి కూడ ఇవ్వకుండా రైతులకు ఇబ్బంది పెడుతున్నారని డబ్బులు ఇవ్వరు ఎక్కువ ఇస్తే వారికే లారీలు పంపిస్తున్నారని ఇక్కడ కూడ రాజకీయ పలుకుబడి ఉన్నవారికి పంపిస్తున్నారని ఓ మహిళ రైతు బోరున విలపిస్తుందని రైతుల కష్టాలు కాంగ్రెస్ ప్రభుత్వనికి చీమ కూటిన్నాటుగా కూడా లేదని పేర్కొన్నారు. రైతుల వడ్లు కొనుగోలు చేయలేక వడ్ల కడనే పడుకుంటే పాములు పురుగు భూషి కుట్టి ప్రమాదాలు జరిగితే ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరచి కొనుగోలు చేయాలనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ పాక్స్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేన రెడ్డి ఉప సర్పంచ్ మచ్చ గణేష్ మాజీ ఎంపీటీసీ కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచులు రవికాంటి చంద్రశేఖర్ అంకిళ్ల యాదవ రెడ్డి రైతు సామన్వాయ మాజీ అధ్యక్షులు బట్టు సుధాకర్ రెడ్డి వర్డ్ నెంబర్లు మచ్చ బాబు బచ్చలి భాస్కర్ ఎండీ ఇస్మాయిల్ డప్పు సాయి కుమార్ రాంచంద్రం రొయ్యల కర్ణాకర్ కొంపల్లి మహేష్ దండే భాస్కర్ జుర్రు ఐల్లయ్య సూరమ్మగారి వెంకట్ రెడ్డి హరిప్రసన్న రెడ్డి అలీమ్ భాస్కర్ పబ్బ వెంకటయ్య మనోజ్ బి ఆర్ యస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 99 రోజులు గ్రామ సభ ముగింపు అధికారుల హామీ



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం ముగింపు సందర్భంగా మహమ్మదాబాద్ గ్రామపంచాయతీలో శనివారం నిర్వహించిన గ్రామ సభలో ప్రజా సమస్యలు గ్రామ అవసరాలపై విశిష్టంగా చర్చించారు అధ్యక్షతన జరిగిన సభకు స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో విద్యాసాగర్ రెడ్డి హాజీరై ప్రజల ముంచి వినతులు స్వీకరించారు ఈ సందర్భంగా గ్రామస్తులు తాగునీరు పారిశుద్ధ్యం రహదారులు విద్యుత్ సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన పలు అంశాలను దృష్టికి తీసుకొచ్చారు వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు అలాగే గత 99 రోజులుగా గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమర్పించారు గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగ్యస్వామ్యం కీలకమని సర్పంచ్ జె.రామ్ లాల్, పేర్కొన్నారు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు రాత కుటుంబానికి చేరేలా అధికారులు ప్రజలు సమన్యాయంతో పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పవన్ కుమార్, వార్డ్ సభ్యులు రహీం, శ్రీను, కేశవులు, గ్రామ పెద్దలు నర్సింలు, గ్రామపంచాయతీ సిబ్బంది వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు మహిళలు యువకులు పాల్గొన్నారు

## చాకచక్యంతో అంబులెన్స్‌లోనే సురక్షిత ప్రసవం



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :**

సమయస్ఫూర్తితో వ్యవహరించిన 108 అంబులెన్స్ సిబ్బంది ఓ గర్భిణికి అంబులెన్స్‌లోనే సురక్షితంగా ప్రసవం నిర్వహించి తల్లి, బిడ్డ ప్రాణాలను కాపాడారు. మహమ్మదాబాద్ మండలంలోని కోలింపల్లి గ్రామానికి చెందిన అనూష (21) ప్రసవ వేదనతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ సేవలను ఆశ్రయించారు. అంబులెన్స్‌లో గర్భిణిని మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ప్రసవ నొప్పులు తీవ్రతరమయ్యాయి. దీంతో ఈఎంటీ ఇర్ఫాన్ వెంటనే పరిస్థితిని అంచనా వేసి అంబులెన్స్‌లోనే ప్రసవం నిర్వహించారు. పూర్తి గర్భకాలం పూర్తయిన అనంతరం అనూషకు సాధారణ ప్రసవం ద్వారా పండంటి మగబిడ్డ జన్మించాడు. ప్రసవం అనంతరం తల్లి, శిశువుకు అవసరమైన వైద్య సేవలు అందించి ఇద్దరినీ క్షేమంగా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్లు సమాచారం. అత్యవసర పరిస్థితుల్లో సమర్థవంతంగా సేవలందించిన ఈఎంటీ ఇర్ఫాన్, పైలట్ చాంద్ పాషాలను స్థానికులు అభినందించారు. 108 అంబులెన్స్ సేవలు మరోసారి ప్రాణరక్షకంగా నిలిచాయని గ్రామస్తులు పేర్కొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



సిఐ రవికుమార్

గజ్వేల్ లో చెస్ టోర్నమెంట్ విజయవంతం

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

గజ్వేల్ పట్టణంలోని ఒక ప్రైవేట్ స్కూల్ లో శనివారం చెస్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీధర్, పిడి ఎలియాస్ రావు ఆధ్వర్యంలో, చెస్ టోర్నమెంట్ నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన గజ్వేల్ సిఐ రవికుమార్ మాట్లాడుతూ, చెస్ టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు,విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని,చెస్ ( చదరంగం) క్రీడ విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తిని పెంపొందిస్తుందని మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు, ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులు ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో సత్యం,శ్రీనివాస్ రెడ్డి,నగేష్, రాజ్ కుమార్,మహిపాల్ రెడ్డి,చెస్ కోచ్ శివ,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఏఈఓ ఖలీల్ సేవలు మరువలేనివి

ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి

గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండలంలో ఏఈఓ ఖలీల్ అగ్రికల్చర్ విస్తరణ అధికారి బదిలీ పై కరీంనగర్ వెళుతున్న ఎమ్మెల్సీ యాదవ రెడ్డి గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానిశీచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఈఓ ఖలీల్ సేవలు మరువలేనివని ప్రజలకు అందుబాటులో ఉంటూ రైతులకు సమస్యలు ఉన్న చోటు వెంటనే స్పందించి పరిష్కారం చేసే వారని కొనియాడారు. ఎక్కడికి వెళ్లిన పేరు ప్రాక్యతలు ఉండాలని సంపంది శీచుకోవాలని కోరుకున్నారు.



